నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
01 సెప్టెంబర్ 2025
1

## కేసీఆర్‌ను బదనాం చేయడమే లక్ష్యంగా..

# అసెంబ్లీ సమావేశాలు

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 31 (నినాదం):** వర్షాకాల ప్రత్యేక సమావేశాల్లో భాగంగా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి హై కమాండ్ ను ప్రసన్నం చేసుకునే పనిలో ముఖ్యమంత్రి కేరళకు వెళ్లడంపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా అసెంబ్లీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక సమావేశాలలో అజెండానే లేకుండా రాత్రికి రాత్రి కాళేశ్వరం ప్రాజెక్టుపై పి సి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను చర్చించాలంటూ సమావేశాలు నిర్వహించడంపై రాజకీయ దురుద్దేశమే తప్పా ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్నారు. రైతులు వరదలు, యూరియా లభించక ఇబ్బందులు పడుతున్నా ప్రజా సమస్యలపై చర్చించేందుకు బి ఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులం అందరం హాజరయ్యాం. సీఎం ముఖ్యమైన చర్చ తో పాటుగా 42% బీసీ రిజర్వేషన్ తో పాటుగా పలు బిల్లులపై చర్చించాల్సిన అవసరం ఉండే. బీసీ గౌస్ కమిషన్ రిపోర్ట్ పై చర్చ ఉందని పీఏసీలో నిర్ణయించారు. ఇంత సీరియస్ చర్చ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల సమస్యలు ముఖ్యం కాదు, అసెంబ్లీ సమావేశాలు ముఖ్యం కాదు, హై కమాండ్ ని ప్రసన్నం చేసుకోవడమే వారి ప్రధాన లక్ష్యం అని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, ప్రజా సమస్యలు, జవాబుదారీతనం అనేది రేవంత్ రెడ్డి ఆలోచనలో లేదు, కనపడవు కూడా అన్నారు. ముఖ్యమంత్రి నిమిత్తమాత్రంగా అసెంబ్లీకి వచ్చి ఐదు సార్లు మాట మార్చి నిన్న మొత్తం కేసీఆర్ పైన, బిఆర్ఎస్ పార్టీ పైన అబాండాలు వేసి ప్రత్యేక విమానంలో కేరళ వెళ్లారని విమర్శించారు. తెలంగాణ అప్పుల పాలైందని చెప్పే ముఖ్యమంత్రి ఇంత ఖర్చుతో కూడిన సమావేశాలను వదిలేసి ఖర్చుతో కూడిన చార్టెడ్ ఫ్లైట్ వేసుకుని వెళ్లి హై కమాండ్ ను ప్రసన్నం చేసుకోవడానికి వెళ్లడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల ముఖ్య ఉద్దేశం బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ను ఏ విధంగా బదనాం చేయాలి అనే ఏకైక లక్ష్యంతో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తారా అని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**మహేశ్వరం ఆగస్టు 31 (నినాదం):** ఈరోజు సాయంత్రం 3 గంటలకు రవీందర్ నాయక్ నగర్ కాలనీలో బంజారా హోటల్ వద్ద వినాయక చవితి బ్యానర్ ని చూడ్డానికి వెళ్లిన కేతావత్ భారత్ వారి కమిటీ ద్వారా బ్యానర్ ని సరి చేద్దామని ఇంటిపై ఎక్కువగా హై టెన్షన్ వైరు చూడకుండా ఇనుప రాడు తీయడానికి ప్రయత్నం చేయగా హై టెన్షన్ వైర్ ఆ బిల్డింగ్ పైనుంచి వెళ్తుంది అది గమనించకుండా వెంటనే ఇనపరాడు లాగడంతో భరత్ అక్కడికక్కడే కరెంట్ షాక్ తో మృతి చెందారు తెలిసినా వెంటనే హుటాహుటిన కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అప్పటికే మరణించారు. ఎలక్ట్రిషన్ హై టెన్షన్ వైరు బిడ్లింగ్ పై నుండి వేర్ వెళ్లడం వల్ల మరణించినట్లుగా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వీటితోపాటు జంగంమేట్ లో డబుల్ బెడ్ బెడ్ రూమ్, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రవీంద్ర నాయక్ నగర్ కాలనీ నాయకులు మరియు కాలనీ ప్రెసిడెంట్ ఏ.కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవీంద్రనాథ్ నగర్ కాలనీ నాయకులు రాంసింగ్ నాయక్ గిరిధర్ గణేష్ రాథోడ్ శంకర్ నాయక్ దేవ్ సింగ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం నాయకులు కామ్రేడ్ సలీం సంస్మరణ సభ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి సత్యం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ మండల సిపిఎం సీనియర్ నాయకులు గాజులరామారం డివిజన్ పార్టీ శాఖ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సలీం సంస్మరణ సభ రోడా మేస్త్రి నగర్ "బి" భగత్ సింగ్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. సంస్మరణ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్, పి సత్యం పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ సలీం 1988 నుండి కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం, ప్రజా సంఘాల నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేదల ఇళ్ల స్థలాల కోసం పోలీసుల లాఠీలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉండి పోరాడిన నాయకుడని అలాంటి నాయకున్ని కోల్పోవడం వామపక్ష ఉద్యమానికి ప్రధానంగా సిపిఎం పార్టీకి ఈ ప్రాంతంలో తీరని లోటు అని పేర్కొన్నారు. కామ్రేడ్ సలీం పార్టీ కోసం పని చేస్తూనే తన కుటుంబ సభ్యులందరినీ పార్టీలోకి తీసుకొచ్చిన త్యాగధనుడు అని తన పనితో పాటు పార్టీ పని కూడా ఇంటి పని లాగా భావించి పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో పాల్గొనేవాడని అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సలీం కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళల అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి లింగస్వామి, మండల కమిటీ సభ్యులు బి సత్యం, పసుల అంజయ్య, రావుల స్వాతి, కామ్రేడ్ సలీం కుమారులు కామ్రేడ్ జాకీర్ హుస్సేన్ ,కామ్రేడ్ ఆరిఫ్ పార్టీ నాయకులు శంకర్ టీవీఎస్ రమణ లక్ష్మి, ముక్తార్, లక్ష్మణరావు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ చేయూత



**కల్వకుర్తి ఆగస్టు 31 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన నవ్య అనే 4వ తరగతి విద్యార్థిని బ్రెయిన్ సంబంధిత సమస్యతో బాధపడుతుంది. ఆదివారం విద్యార్థిని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుడుముల చంద్రకాంత్ రెడ్డి 5000/- వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్ర ఫౌండేషన్ అభాగ్యులకు, వృద్ధులకు,అనాథలకు, నిరుపేద విద్యార్థులకు, అనారోగ్య బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రసూల్ ఖాన్,సభ్యులు శ్రీకాంత్ నేత,రవుఫ్,జిలాని, సలీం,మహేష్,అరవింద్,కార్తీక్, అలీం,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం



**కల్వకుర్తి, ఆగస్టు 31(నినాదం) :** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన లష్కర్ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లష్కర్ శ్రీను చిన్ననాటి స్నేహితులు ఆదివారం అతని భార్య పిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మృతుడు లష్కర్ శ్రీను ఇద్దరు కూతుర్ల పేరు మీద 60,000/- రూపాయలను బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్ ను అతని భార్యకు అందజేశారు. లష్కర్ శ్రీను పిల్లల చదువులకు ఆర్థికంగా అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడు లష్కర్ శ్రీను చిన్ననాటి స్నేహితులు,కుటుంబసభ్యులు ఉన్నారు.

## ప్రధాన మంత్రికి రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

### బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్



**కల్వకుర్తి, ఆగస్టు 31 (నినాదం) :** బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో భారత ప్రధాని నరేంద్రమోడీ మాతృమూర్తి హీరా బెన్ పై రాహుల్ గాంధీ వ్యక్తిగత దూషణలు చేయడం తగదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ వ్యక్తిగత దూషణలకు నిరసనగా ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ ప్రధాన కూడలిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ పరంగా నాయకులు విమర్శలు ప్రతి విమర్శలు చేయడంలో తప్పులేదని వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు. దూషణలకు పాల్పడ్డ రాహుల్ గాంధీ వెంటనే ప్రధాని నరేంద్రమోడీకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బోడ నర్సింహ,కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి,పాలకూర్ల రవిగౌడ్,చందు ముదిరాజ్,నాయకులు పానుగంటి శివకుమార్, వెంకటేష్ యాదవ్ కిరణ్ కుమార్,వాకిటి శ్రీకాంత్,లక్ష్మీ నరసింహ పాల్గొన్నారు.

### తల్లిని దూషించే నీచపు నాయకత్వాన్ని..

## ప్రజలు ఎప్పటికీ అంగీకరించరు

• రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** వ్యక్తిగత దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని, తల్లిని దూషించే ఇలాంటి నీచపు నాయకత్వాన్ని భారత ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తల్లి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి ,నాగుల గౌడ్, జిల్లా నాయకులకు కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాణిక్ రావు, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, జితేందర్, మహేష్ యాదవ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, సీతారామరాజు, గణేష్, పట్టాభిరామ్, జితేందర్, నియోజకవర్గ బీజేపీ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి గురించి కాంగ్రెస్ ఆర్జేడీ పార్టీల మద్దతు చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు ప్రతి భారతీయుడి హృదయాన్ని కలిచివేసాయని, తల్లి పట్ల ఇంత హీనమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాల అసలైన వారి విష సంస్కృతికి నిదర్శనమని అన్నారు. అక్రమ అరెస్టులతో మమల్ని భయపెట్టలేరని, ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, సరైన సమాధానం చెప్పే తీరుతామని ధీటుగా బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతి భూషణ్ రెడ్డి, ప్రసాద్, రాజు శెట్టి, రామ్ రెడ్డి, శ్రీనివాస్, శివరాం, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాము, ఎస్. కే చాంద్, సురేష్, మాన్యం, అభిషేక్, ప్రభాకర్, శివ భాష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

### • కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కల్వకుర్తి పట్టణ వర్కింగ్ అధ్యక్షురాలు రేష్మబేగం



**కల్వకుర్తి, ఆగస్టు 31 (నినాదం ) :** కాంగ్రెస్ నాయకురాల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం అని కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి పట్టణ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రేష్మబేగం ఆవేదన వ్యక్తం చేశారు. ఓటుచోరీపై నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఆదివారం ఏఐసీసీ మహిళా విభాగం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమానికి పిలుపు నివ్వడంతో కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పోలీసులు స్వంత పూచికత్తుపై కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రేష్మబేగం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తారని ముందస్తు అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికార దర్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టులు చేస్తే భయపడేది లేదని అన్నారు. అక్రమ అరెస్టులతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత చేస్తున్న ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ముందస్తు అరెస్టయిన వారిలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఝాన్సీ,పర్వీన్ బేగం,గంగా, లలిత,తదితరులు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**దమ్మపేట, ఆగస్టు 31(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామం ఎస్టీ కాలనీలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిని శ్రీనివాస్, తోగర్త వెంకటేశ్వరరావు, కిరణ్, రాజారావు, మొగిలి జగదీష్ , నారం లక్ష్మయ్య, దొడ్డ నరేష్, బొంతు రాజశేఖర్ కర్లపూడి బాలు, శంకర్, భక్తులు పాల్గొన్నారు.

### ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గాజులరామారం డివిజన్ చైతన్య నగర్ కాలనీ కోశాధికారి అభిషేక్ సగృహంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరైనారు. పార్టీ నాయకులు, కాలనీ అధ్యక్షులు, కాలనీ సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమానికి వీక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, సీనియర్ నాయకులు నరేష్ గౌడ్, సత్యనారాయణ, భరత్ కుమార్,వీరాచారి, శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

#### బీజేపీ నాయకులు గాదె రాంబాబు



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 31 (నినాదం):** బీహార్ ఎన్నికల సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మరిపెడ లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను ప్రభుత్వ అతిథి ముందు ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారిపై దహనం చేశారు. బీజేపీ నాయకులు గాదె రాంబాబు మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి,అపరిపక్వతకు నిదర్శనమన్నారు. ఫ్రస్ట్రేషన్‌లో రాహుల్ గాంధీ దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలకు,మోదీకి తక్షణమే క్షమాపణ చెప్పకపోతే బీజేపీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. దేశ ప్రధాని అని చూడకుండా వారి అమ్మ ను రాహుల్ గాంధీ అసభ్య పదజాలంతో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బీహార్, పశ్చిమబెంగాల్,అస్సాం రాష్ట్రాలలో అక్రమంగా చోరబడిన బంగ్లాదేశీయుల ఓట్లను తొలగిస్తే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇబ్బందో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల బిజెపి అధ్యక్షులు గంగాధర్, పట్టణ అధ్యక్షురాలు భూక్యా మంగమ్మ,భూక్య కాంతమ్మ,భూక్యా లింగం నాయక్,పాల్వాయి భాస్కర్, బొమ్మనపల్లి నాగరాజు, జక్కుల నాగరాజు, పులి శ్రీనివాస్,సాయి కుమార్,సురేష్,వెంకన్న,బింగి రమేష్, రమేష్,సురేందర్ పాల్గొన్నారు.

## డీజేలకు అనుమతి లేదు

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి, ఆగస్టు 31(నినాదం) :** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నిమజ్జన వేడుకలకు డీజే అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులకు గణేష్ నిమజ్జనం ఊరేగింపు చేయడానికి డీజే లకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. గణేష్ నిమజ్జనం రోజున మండపాల వద్ద సిట్టింగ్ డీజేలు,సింగల్ పిన్ డీజేలకు కూడా ఎలాంటి అనుమతి లేదని సూచించారు. గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు ఎవరైనా డీజేలకు అడ్వాన్స్ ఇస్తే వెంటనే తిరిగి తీసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనానికి డీజేల అనుమతులు వస్తాయి లేదా పోలీసులకు ఎవరితోనైనా చెప్పించి డీజే అనుమతులు పొందుతామని అసత్య ప్రచారాలు చేసే వారిని నమ్మొద్దని అన్నారు. కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీస్ అధికారుల సూచనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

## శ్రీనగర్ కాలనీలో ఘనంగా కుంకుమపూజ




**ఖమ్మం, ఆగస్టు 31(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని 13 డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం శ్రీనగర్ కాలనీ రెండో వీధిలో మహాబల గణేశ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న విషయం విధతమే. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### మాజీ సర్పంచ్ భబీచంద్ మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, ఆగస్టు 31(నినాదం):** రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండా మాజీ సర్పంచ్ భబీచంద్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మృతి చెందాడు. భబీచంద్ మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భబిచంద్ మరణం కుటుంబానికి,బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్ మాజీ సర్పంచ్ భబిచంద్ అంత్యక్రియలు కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మరియు అంత్యక్రియలు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మాధంశెట్టి హరిప్రసాద్,మాజీ సర్పంచ్ మెంటం రామారావు,మాజీ ఎంపిటీసీ జానా,వైస్ సర్పంచ్ చిన్న నరసింహారావు,మండల ఉపాధక్షుడు తాత వెంకటేశ్వర్లు,నాయకులు రాంబాబు,రాజేష్, బాల,చిన్నా, శ్రీను,శంకర్, బద్దు, బాబురావు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.